# నక్సలైట్లచే భూమి పంపిణీ

రాజవొమ్మంగి, జులై 18 (న్యూస్‌టుడే): ప్రభుత్వం పెట్టిన ఎల్.టి.ఎ.పి. కేసులపై స్టేలు తెచ్చుకొన్న భూస్వాముల అనుమతితో ఇటీవల 516 ఎకరాల భూమిని భూమిలేని గిరిజన, గిరిజనేతరులకు పంచి ఇచ్చినట్లు పీపుల్సు వార్ గ్రూపు నాగులకొండ దళం కమాండరు తెలియచేశారు. రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామంలో 65 ఎకరాలు పంపిణీ చేశామన్నారు. ఇందులో 37 ఎకరాలు గొంటువాని పాలెం నివాసి శ్రీ ఎల్లేపతి వీరభద్రరావుకు చెందినదని చెప్పారు. మరొక ఆరుగురు భూస్వాముల నుండి 28 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామన్నారు బలిజపాడు గ్రామంలో తగాదాలో ఉన్న 12 ఎకరాలను నలుగురికి సమానంగా పంచిపెట్టినట్లు తెలిపారు. దూసరపాయ గ్రామసర్పంచ్ శ్రీ కనిగిరి చక్రపాణికి చెందిన 54 ఎకరాలలో 15 ఎకరాలను ఆయన కుటుంబానికి మినహాయించి మిగిలిన భూమిని ఆ గ్రామగిరిజన రైతు కూలీ సంఘం స్వాధీనం చేసుకుందని చెప్పారు. ప్రర్తిపాడు మండలం గోకవరం గ్రామంలో 195 ఎకరాలకు, బవ్వుకుపాక గ్రామంలో 175 ఎకరాలను పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. పై భూములపై పది సంవత్సరాల నుండి కోర్టులో కేసులు ఉన్నాయనీ, సంబంధిత భూస్వాములను ఒప్పించి పంపిణీ చేశామని దళం కమాండరు వివరించారు.